ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY
పెద్దపల్లి
జిల్లా వార్తలు
3★
బుధవారం 24 జనవరి 2024



పకడ్బందీగా మెడికల్ బోర్డు నిర్వహణ 6లో..

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి 6లో..



పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్(ఫైల్)

'పది' ఫలితాలపై ఫోకస్

- జిల్లాలో వంద శాతం సాధించాలని లక్ష్యం
- రెండు పాఠశాలలకు ఒక ప్రత్యేక అధికారి
- ప్రతి రోజు విద్యార్థులకు వేకప్ కాల్స్
- వెనుకబడిన విద్యార్థులకు వర్క్‌బుక్స్
- ప్రత్యేక చర్యలు చేపట్టిన కలెక్టర్

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

మార్చిలో జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షలపై జిల్లా అధికారులు ఫోకస్ పెట్టారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణులు కావడంతోపాటు ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. అంతేగాకుండా ప్రాథమిక పాఠశాలల నుంచి మొదలుకుని ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించే విధంగా పాఠశాలలపై దృష్టి సారించారు. వారానికి కనీసం రెండు, మూడు ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ సందర్శించి విద్యార్థుల ప్రగతి గురించి తెలుసుకుంటున్నారు. ఆయా సబ్జెక్టుల్లో నేరుగా విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి స్థితిగతులను ఆరాతీస్తున్నారు. నెలరోజుల నుంచి ప్రధానంగా పదో తరగతి విద్యార్థులపై దృష్టి సారించారు. జిల్లాలో 105 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 7 మోడల్ స్కూళ్లు, 10 కస్తుర్బాగాంధీ గురుకుల విద్యాలయాలతో పాటు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల విద్యాలయాలున్నాయి. ఈ పాఠశాలల్లో 4 వేల మందికి పైగా పదో తరగతి చదువుతున్నారు. గురుకుల పాఠశాలలు ఆయా సొసైటీల ఆధ్వర్యంలో నడుస్తుండగా, వాటిల్లో చదువుతున్న విద్యార్థులకు రెగ్యులర్ తరగతులతో పాటు స్టడీ హవర్స్ తరగతులు ఉంటాయి. జిల్లా పరిషత్, ఆదర్శ పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలలు జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నడుస్తుండడంతో అందులో చదవే విద్యార్థులపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. గత ఏడాది పదో తరగతి ఫలితాల్లో 92.37 శాతం ఫలితాలను సాధించగా, రాష్ట్రంలో జిల్లా 9వ స్థానంలో నిలిచింది. ఈ ఫలితాల్లో జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 44 పాఠశాలల్లో మాత్రమే 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. 73 మంది విద్యార్థులు 10జీపీఏ సాధించారు. ఈసారి వందకు వంద శాతం అన్ని పాఠశాలల్లో 100 శాతం ఫలితాలను సాధించాలనే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నారు.

● విద్యార్థులకు వేకప్ కాల్స్..

ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివే విద్యార్థులకు ప్రతిరోజు ఉదయాన్నే వేకప్ కాల్స్ చేసే విధానాన్ని రూపొందించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులు ప్రతి రోజు ఉదయం 5 గంటలకే వారి తల్లిదండ్రుల ఫోన్లకు ఫోన్ చేసి విద్యార్థులు లేచారా, లేదా అని ఆరాతీస్తారు. ఒకవేళ నిద్ర నుంచి లేవకుంటే నిద్రలేపేలా చేస్తారు. ఉపాధ్యాయులు ఫోన్‌చేసే వరకు విద్యార్థులు నిద్ర లేచి ఉంటే వారితో ఒకటి, రెండు నిమిషాలు మాట్లాడుతారు. ఉపాధ్యాయులే గాకుండా గ్రామపంచాయతీ కార్యదర్శులకు కూడా ఆ బాధ్యతను అప్పగించారు. పారిశుధ్య నిర్వహణపై పర్యవేక్షించేందుకు గ్రామంలో పర్యటించినప్పుడు పదో తరగతి విద్యార్థుల చదువు గురించి తెలుసుకోవడంతో పాటు తల్లిదండ్రులతో మాట్లాడి, వారి చదువులపై సీరియస్‌గా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయి నోడల్ అధికారులు సైతం రెగ్యులర్‌గా పాఠశాలలను సందర్శించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఉదయం 9:30 గంటలకు పాఠశాల ప్రారంభమై మధ్యాహ్నం భోజన విరామ సమయం అనంతరం సాయంత్రం 4:40 గంటల వరకు తరగతులు జరుగుతూ ఉంటాయి. పదో తరగతి విద్యార్థులకు మాత్రం ఉదయం 8:30 నుంచి 9:30 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4:40 నుంచి 5:30 గంటల వరకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూంటారు. ఈ సందర్భంగా పాఠాలు చెప్పడంతో పాటు స్టడీ హవర్‌ను కూడా నిర్వహిస్తారు.

● గతంలో పది ఫలితాలు ఇలా..

గత ఏడాది పదో తరగతి ఫలితాల్లో 92.37 శాతం ఫలితాలను సాధించగా, రాష్ట్రంలో జిల్లా 9వ స్థానంలో నిలిచింది. 2021-22లో 94.06 శాతం మంది ఉత్తీర్ణులు కాగా, 10 జీపీఏ 150 మంది సాధించారు. కరోనా కాలం 2020-21లో వంద శాతం మంది ఉత్తీర్ణులు కాగా, 10 జీపీఏ 4345 మంది, 2019-20లో 99.67 శాతం మంది ఉత్తీర్ణులు కాగా, 10 జీపీఏ 3143 మంది సాధించారు. రాష్ట్ర స్థాయి ఫలితాలతో పోలిస్తే జిల్లా మెరుగవుతున్నది. 2019-20లో 16వ స్థానం, 2020-21లో 15వ స్థానం, 2021-22లో 12వ స్థానం, 2022-23లో 9వ స్థానంలో జిల్లా నిలిచింది. ఈ ఏడాది జరగనున్న పరీక్షల్లో మొదటి స్థానంలో నిలవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

● మూడు కేటగిరీలుగా విద్యార్థుల వర్గీకరణ..

పదో తరగతి విద్యార్థులను మూడు కేటగిరీలుగా విభజించారు. ఏ కేటగిరీలో చురుకైన వారిని, బీ కేటగిరీలో సగటుగా ఉన్న వారిని, సీ కేటగిరీలో వెనుకబడిన విద్యార్థులతో విభజించారు. సీ కేటగిరీకి చెందిన ఏయే సబ్జెక్టుల్లో బలహీనంగా ఉన్నారో గుర్తించి వారికి అర్థమయ్యే రీతిలో పాఠాలు చెబుతున్నారు. వీరితో పాటు మిగతా విద్యార్థుల కోసం ఆయా సబ్జెక్టుల్లో ముఖ్యమైన పాఠ్యాంశాలతో ఒక వర్క్‌బుక్‌ను రూపొందిస్తున్నారు. వాటిని త్వరలోనే విద్యార్థులకు అందజేయనున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పదో తరగతి పరీక్షల్లో జిల్లాలో వంద శాతం ఫలితాలు సాధించడంతో పాటు రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచేందుకు లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించండి : ఎంవీఐ



డ్రైవర్లతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంవీఐ

సుల్తానాబాద్, జనవరి 23 : రోడ్డు భద్రత నియమనిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని పెద్దపల్లి మోటార్‌వెహికల్ ఇన్‌స్పెక్టర్ సిరాజ్ రెహమాన్ డ్రైవర్లకు సూచించారు. సుల్తానాబాద్‌లో మంగళవారం పలువురు వాహన డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సుల్తానాబాద్‌లో ఈ సందర్భంగా ఆయన డ్రైవర్లనుద్దేశించి మాట్లాడుతూ ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల, అతివేగం వల్ల వాహనాల అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయని, ఎంతోమంది ప్రాణాలు కోల్పోతూ మరెందరో గాయాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమనిబంధనలను పాటిస్తూ తమ కుటుంబసభ్యుల క్షేమాన్ని కూడా తలచుకుంటూ వాహనాలను జాగ్రత్తగా సురక్షితంగా నడుపుతూ గమ్యం చేరుకోవాలన్నారు. ద్విచక్ర వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలను నడుపాలని, లేకుంటే లైసెన్స్‌లను రద్దు చేయడమే కాకుండా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలకు సంబంధించిన పోస్టులను డ్రైవర్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యాన్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి ఐలయ్య, ప్రధాన కార్యదర్శి తప్పట్ల రవి, సతీష్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు



ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణరావు

కాల్వశ్రీరాంపూర్, జనవరి 23: రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్టు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామ పరిధిలోని శ్రీ భక్తాంజనేయ ఆలయంలో మంగళవారం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ దేవాలయ అధ్యక్షుడు మేకల జనార్ధన్‌రెడ్డి తాను ఎమ్మెల్యేగా గెలిస్తే నూట ఒక్క కొబ్బరికాయలు కొడుతానని మొక్కుకున్నాడని, మొక్కు తీర్చుకోవడం కోసం దేవాలయానికి వచ్చినట్టు తెలిపారు. తన గెలుపు కోసం సహకరించిన మేకల జనార్ధన్‌రెడ్డితోపాటు సహకరించిన మండల ప్రజలందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. మీర్జంపేట గ్రామ పరిధిలోని పోచంపల్లి నుంచి పందిళ్ల, రాయపేట మీదుగా ఓదెల దేవస్థానం వరకు తారురోడ్డు వేయిస్తానని హామీఇచ్చారు. కాల్వశ్రీరాంపూర్ నుంచి పొత్కపల్లికి వెళ్లే రహదారిని డబుల్ రోడ్డుగా నిర్మించేందుకు కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, సర్పంచ్ ఓరుగంటి కొమురయ్య, ఎంపీటసీ రావి సదానందం, మాజీ సర్పంచ్‌లు అటికం శంకర్‌గౌడ్, మాదాసు సతీష్, ఆలయ చైర్మన్ మేకల జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు వాయిదా

పెద్దపల్లి కల్చరల్, జనవరి 23 : జిల్లావ్యాప్తంగా ఈనెల 29న జరగాల్సిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ(ఎస్ఎంసీ) ఎలక్షన్స్ తాత్కాలికంగా వాయిదాపడినట్టు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నుంచి ఉత్తర్వులు వెలుపడ్డాయి. ఈనెల 20న నోటిఫికేషన్ విడుదలచేసి ఈనెల 29న ఎస్ఎంసీ ఎలక్షన్లు జరపాలని మొదట ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా పాత కమిటీలను రద్దు కూడా చేశారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఎలక్షన్లు నిర్వహించకూడదని పేర్కొన్నారు.

పేరెంట్స్ స్పోర్ట్స్ మీట్

ఎలిగేడు, జనవరి 23 : మండలంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు సంయుక్తంగా విద్యార్థుల తల్లిదండ్రులకు పేరెంట్స్ స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీపీ తానపర్తి స్రవంతిమోహన్‌రావు, సర్పంచ్ అర్షనపల్లి వెంకటేశ్వర్‌రావు, ఎస్ఎంసీ చైర్మన్లు చంద్రయ్య, శంకరయ్య హాజరయ్యారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం నరేంద్రచారి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అప్పిడి సంతోష్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రధాని మోదీ కృషి

- బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

కళ్యాణ్‌నగర్, జనవరి 23: పేద ప్రజల సంక్షేమానికి ప్రధాని నరేంద్ర మోదీ ఎనలేని కృషి చేస్తున్నారని బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్ అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా మంగళవారం గోదావరిఖని విఠల్‌నగర్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పదేళ్ల కాలంలో దేశంలో పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం ప్రధాని అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆయుష్మాన్ భవ పేరుతో 55కోట్ల మందికి రూ.5లక్షల వరకు ఉచిత వైద్యం, మహిళల కోసం ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, 4కోట్ల మందికి పక్కా గృహ నిర్మాణాలు, దేశంలో 88కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని అత్యధిక స్థానాలతో గెలిపించాలని, నరేంద్రమోదీ సారథ్యంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మామిడి రాజేష్, మాతంగి రేణుక తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బూడిద లారీ ఓనర్ల సమ్మె

అంతర్గాం, జనవరి 23: మండల పరిధిలోని కుందనపల్లి శివారులోని ఎన్టీపీసీ యాష్‌పాండ్‌లో వారం రోజులుగా స్థానిక బూడిద లారీ ఓనర్లు సమ్మె చేస్తున్నారు. బూడిద తరలింపు కోసం టెండర్లు పొందిన కాంట్రాక్టర్లు దూర ప్రాంతాల నుంచి లారీలు తీసుకువస్తుండగా తమకు ఉపాధి కరువైందని స్థానిక లారీ యజమానులు ఆందోళనకు దిగారు. గతంతో తమ లారీలతో ఇటుక బట్టీలకు బూడిద రవాణా చేయగా ప్రస్తుతం ఓ కాంట్రాక్టర్ ఇటుక బట్టీలకు తన సొంత లారీలతో బూడిద రవాణా చేస్తుండడంతో తమకు ఉపాధి దొరకక అప్పుల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీపీసీ యాజమాన్యం స్పందించి తమకు ఉపాధి కల్పన జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఆందోళనలో సంపంగి శ్రీనివాస్, శివరాత్రి గంగాధర్, కొమురయ్య, శ్రావణ్, కుమార్ పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్

ఎలిగేడు, జనవరి 23 : విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమమైన ఫలితాలు సాధించాలని తహసీల్దార్ స్వర్ణ పేర్కొన్నారు. మంగళవారం ఆమె ఎలిగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు 2024 విద్యాసంవత్సరంలో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. కాగా, పర్యవేక్షణ స్పెషల్ అధికారిగా తహసీల్దార్ బాధ్యతలు స్వీకరించారు. హెచ్ఎం గంద్ర దేవేందర్‌రావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆర్ఐ శైలజ, సీఆర్‌పీ లక్ష్మీనారాయణ, ఐఆర్‌పీ సంతోష్ జీపీ ఆకుల సౌమ్య పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధనకు రాజీలేని పోరాటాలు

అంతర్గాం, జనవరి 23: కార్మిక హక్కుల సాధనలో సీపీఎం అనుబంధ సీఐటీయూ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని సీఐటీయూ నాయకుడు ఎం రామాచారి అన్నారు. మంగళవారం రామగుండం పట్టణంలోని రైల్వేషెడ్డు వద్ద కార్మికులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారువర్గాలకు కొమ్ముకాస్తూ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని ఆరోపించారు. రైల్వే కాంట్రాక్టు కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేస్తూ కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం రైల్వే కార్మికుల నూతన కమిటీని ఎన్నుకోగా అధ్యక్షునిగా ఎం అశోక్, ప్రధాన కార్యదర్శిగా జీ మహేష్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎర్రవెల్లి ముత్యంరావు, శ్రీనివాస్, సరళ, తిరుపతి, మోహన్, సంజీవ్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌లో వేడెక్కిన మున్సిపల్ రాజకీయం

- ఫిబ్రవరి 3న చైర్‌పర్సన్‌పై అవిశ్వాస సమావేశం - కౌన్సిలర్లను క్యాంపునకు తరలించేందుకు ప్రయత్నాలు



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న కౌన్సిలర్లు(ఫైల్)

సుల్తానాబాద్, జనవరి 23 : సుల్తానాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతపై అవిశ్వాసం ప్రకటిస్తూ మెజార్టీ కౌన్సిలర్లు ఇచ్చిన నోటీసుపై కలెక్టర్ స్పందించారు. ఈ మేరకు అవిశ్వాసం తేల్చడానికి ఫిబ్రవరి 3వ తేదీన సమావేశం నిర్వహించడానికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో సుల్తానాబాద్ మున్సిపల్ రాజకీయాలు వేడెక్కాయి.. మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతపై అవిశ్వాసం ప్రకటిస్తూ 12 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసిన నోటీసును గత ఏడాది డిసెంబర్ 30న అదనపు కలెక్టర్ అరుణశ్రీకి అందజేశారు. చైర్‌పర్సన్‌పై తాము విశ్వాసాన్ని కోల్పోయామంటూ కౌన్సిలర్లు ఇచ్చిన నోటీసును పరిగణనలోకి తీసుకున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఫిబ్రవరి 3వ తేదీన సమావేశాన్ని నిర్వహించేందుకు ఆదేశించారు. ఆ రోజు జరిగే సమావేశంలో మెజారిటీ సభ్యులు అవిశ్వాసానికి మద్దతు పలికినట్లయితే చైర్‌పర్సన్ పదవిని కోల్పోవాల్సి ఉంటుంది. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో 15 మంది సభ్యులు ఉండగా వీరిలో 9 మంది ఆనాటి టీఆర్ఎస్ సభ్యులు, ఆరుగురు సభ్యులు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు గెలుపొందారు. మెజారిటీ సభ్యుల మద్దతు ఉన్నా కూడా ఆనాటి పరిస్థితుల కారణంగా కాంగ్రెస్ పార్టీ సభ్యుల మద్దతు తీసుకొని అందరూ కలిసి క్యాంపునకు వెళ్లి తొలి మున్సిపల్ చైర్మన్ ఎన్నికను పూర్తి చేసుకున్నారు కాంగ్రెస్ మద్దతుతో ఆనాడు సుల్తానాబాద్ మొట్టమొదటి మునిసిపల్ చైర్‌పర్సన్‌గా ముత్యం సునీత ఎన్నికయ్యారు. 15 మంది సభ్యులు ఉండగా, ఒక కౌన్సిలర్ మరణంతో ఆ స్థానం ఖాళీగా ఉంది. ఇటీవల మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ బిరుదు సమతా కృష్ణ అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. అలాగే తొమ్మిదవ వార్డుకు చెందిన బీఆర్ఎస్ కౌన్సిలర్ గొట్టం లక్ష్మి కూడా కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. మున్సిపాలిటీలో ఉన్న 14 మంది సభ్యుల్లో చైర్‌పర్సన్ ముత్యం సునీతను మినహాయిస్తే ఇంకా 13మంది సభ్యులు ఉంటారు. వీరిలో అవిశ్వాసం ప్రకటిస్తూ 12 మంది సంతకాలు చేశారు. ఒకటవ వార్డు కౌన్సిలర్ పాసెడ్ల మమతసంపత్ మాత్రమే అవిశ్వాసంపై సంతకం చేయలేదు. కాగా నోటీసుపై సంతకాలు చేసిన వీరందరూ ఫిబ్రవరి 3న జరిగే సమావేశంలో అవిశ్వాస తీర్మానానికి మద్దతు ప్రకటిస్తే చైర్‌పర్సన్ తన పదవిని కోల్పోవాల్సి ఉంటుంది. అదనపు కలెక్టర్‌కు నోటీసులు ఇచ్చినప్పటి నుంచి సమావేశం నిర్వహణ తేదీ కోసం సభ్యులు ఎదురుచూస్తున్నారు. మంగళవారం సమావేశ తేదీని జిల్లా ఉన్నతాధికారులు ప్రకటించడంతో సభ్యులను క్యాంప్‌నకు తరలించే యోచనలో ఉన్నట్లు సమాచారం. కాగా, ఫిబ్రవరి 3న జరిగే సమావేశం గురించి సభ్యులకు నోటీసులు పంపిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు.

● 26 నుంచి క్యాంపునకు..

మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం తేల్చేందుకు ఫిబ్రవరి 3న సమావేశం నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేస్తున్నది. ఈ నేపథ్యంలో కౌన్సిలర్లతో క్యాంప్ నిర్వహించేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో రెండవ వార్డు నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎన్నికైన గాజుల లక్ష్మీరాజమల్లు ప్రస్తుతం చైర్‌పర్సన్ స్థానాన్ని ఆశిస్తున్నారు. మొదటినుంచి మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానాన్ని ఆశిస్తున్న ఆమె ఆనాటి ఎమ్మెల్యే మద్దతు లేకపోవడంతో పదవి దక్కలేదు. జనవరి 26న రిపబ్లిక్ దినోత్సవం అనంతరం కౌన్సిలర్లు అందరితో క్యాంపునకు తరలివెళ్లేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

బీఆర్ఎస్ కార్పొరేటర్లలో ముసలం

- అవిశ్వాసంపై ఎత్తుకు పైఎత్తులు.. - రంగంలోకి మాజీ ఎమ్మెల్యే, మేయర్



రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయం

కోల్‌సిటీ, జనవరి 23: రామగుండం నగరపాలక సంస్థ బీఆర్ఎస్ కార్పొరేటర్లలో ముసలం పుట్టింది. మేయర్‌పై అవిశ్వాసానికి బీఆర్ఎస్ కార్పొరేటర్లు ప్రయత్నాలు చేస్తున్నారు. అవిశ్వాస నోటీసు ఇచ్చి క్యాంపునకు వెళ్లాలని ప్రయత్నాల్లో ఉన్నారు. క్యాంపు ప్రారంభమైతే పార్టీలో ముసలం పుడుతుందని భావించిన మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, మేయర్ బంగి అనీల్ కుమార్‌లు రంగంలోకి దిగారు. సోమవారం కోరుకంటి, బంగి అనీల్ కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్ బీఆర్ఎస్ కార్పొరేటర్ల ఇండ్ల వద్దకు వెళ్లి మేయర్ అనీల్‌కుమార్‌కు మద్దతు ఇస్తున్నట్లు లేఖలు తీసుకున్నారు. అవిశ్వాసంపై సంతకాలు పెట్టిన కార్పొరేటర్లే లక్ష్యంగా ఈ సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుంది. లోక్ సభ ఎన్నికల వేళ అవిశ్వాసం మొదలైతే ఎన్నికలకు ఇబ్బంది అవుతుందని, దీని ప్రభావం ఇతర మున్సిపాలిటీలపై పడుతుందనే భావనతో ఉన్నారు. ఇప్పటికే జిల్లాలో జడ్పీ చైర్మన్‌పై సైతం అవిశ్వాసానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న చందర్ ఇటీవలే ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూశారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలకు ముందు అవిశ్వాసం పెడితే ఎన్నికల ప్రచారానికి కూడా ఇబ్బంది అవుతుందనే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. దీంతో పాలకవర్గాన్ని ఎలాగైనా కాపాడుకోవాలని రంగంలోకి దిగారు.

కాగా పలువురు కార్పొరేటర్లు మద్దతు ఇస్తున్నామని చెబుతూనే తమకు జరిగిన ఇబ్బందులు ఇన్నాళ్లు పట్టించుకోకపోవడంపై ప్రశ్నిస్తున్నట్టు తెలుస్తోంది. సుమారు 39మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లలో 20 మందితోనైనా మేడారం జాతరకు పర్యటనకు వెళ్లాలనే నిర్ణయంచుకున్నట్టు తెలుస్తున్నది. తద్వారా అవిశ్వాసం పెట్టే వారికి కౌంటర్ ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. శుక్రవారం మేడారం జాతరకు బీఆర్ఎస్ కార్పొరేటర్లను తీసుకెళ్లనున్నట్టు సమాచారం.

ఎక్కడి సమస్యలు అక్కడే..

రామగుండం నగరపాలక సంస్థలో బీఆర్ఎస్ పాలకవర్గం అధికారంలో ఉంది, పాలకవర్గంలో ఎప్పుడూ గొడవలు, విభేదాలు చోటు చేసుకుంటున్నాయి. నాలుగేళ్లలో ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు ఏమి రాలేదు. అభివృద్ధిలో విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రతి డివిజన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీటి సమస్యలు ఉన్నాయి. కొన్ని డివిజన్లలో కార్పొరేటర్లు కాలనీల్లోకి వెళ్లే పరిస్థితి లేదు. ఈ పరిస్థితుల్లో పాలకవర్గ సమావేశాలు కూడా పెట్టలేకపోతున్నారు. పాలకవర్గంలోని బీఆర్ఎస్ కార్పొరేటర్ల గొడవలతో అభివృద్ధి మరింత కుంటుపడుతోంది. రామగుండంలో పని చేయాలంటేనే అధికారులు కూడా వెనుకంజ వేసే దయనీయమైన పరిస్థితులున్నాయి.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

కావలెను

★ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి, న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000. సంప్ర॥ 7075656208
AJV_164647

CHANGE OF NAME

★ I, NAGELLI SHRI DEVI W/O. NAGELLI LINGANNA R/O.H.NO. 2-50/2, SHIVAJIN AGAR, RAIKAL, JAGTIAL. HAVE CHANGED MY NAME AS " NAGELLI LAXMI " W/O. NAGELLI LINGANNA.
AJK-14852

CHANGE OF NAME

★ I, VONTERI SAROJINI W/O. VONTERI BHOOM REDDY. R/O.H.NO. 3-4-69,CIVIL HOSPITAL ROAD, KARIMNAGAR. HAVE CHANGED MY NAME AS " VONTERI SAROJINI DEVI " W/O.VONTERI BHOOM REDDY.
AJK-14852

3W & 4W VEHICLES FOR SALE

★ INDUSIND BANK LTD 3W & 4W VEHICLES FOR SALE, THROUGH OPEN AUCTION, CONDUCTING. BAJAJ CARGO BS VI TS 36 TA 5002, BAJAJ RE BS IV TS02UC3742, TATA MAGICK EXPRESS TS 02 UC 6198. CONTACT NO. 9959457803.
AJK-14853

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్: 99854 11262
మెట్‌పల్లి :- సెల్: 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

రూ.6,750 పలికిన పత్తి ధర

జమ్మికుంట రూరల్, జనవరి 23: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ.6,750 పలికింది. మంగళవారం మార్కెట్ యార్డుకు 84మంది రైతులు 676 క్వింటాళ్ల విడి పత్తి, ఎనిమిది మంది రైతులు 17 క్వింటాళ్లు గోనె సంచుల్లో విక్రయానికి తీసుకువచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం ద్వారా గరిష్ఠ ధర రూ.6,750, కనిష్ఠ ధర రూ.5,800 చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు.

మానకొండూర్ సామిల్‌లో అగ్ని ప్రమాదం

మానకొండూర్, జనవరి 23: మానకొండూర్‌లోని ఓం గణేశ్ సామిల్ లో మంగళవారం తెల్లవారు జామున అగ్నిప్రమాదం జరిగింది. సామిల్ లో యజమాని నందగిరి శ్రీనివాస్ రాత్రి 11 గంటల వరకు పని పూర్తి చేసి ఇంటికి వెళ్లాడు. తెల్లవారు జామున ఓ వ్యక్తి సమాచారం ఇవ్వడంతో శ్రీనివాస్ వచ్చి చూసే సరికి మంటలు చెలరేగాయి. అగ్నిమాపక శాఖ అధికారికి సమచారం ఇవ్వడంతో సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. మిల్‌లోని కలపకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించి ఉంటారని, దీంతో సూమారు రూ. 3లక్షల విలువ గల కలప కాలిపోయిందని శ్రీనివాస్ తెలిపారు. ఈ విషయంపై పోలీసులు, అగ్నిమాపక అధికారులకు ఫిర్యాదు చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు.

పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలి

కరీంనగర్ టౌన్, జనవరి 23: పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలని పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రాజేంద్రబాబు పేర్కొన్నారు. నగరంలోని గణాంకభవన్‌లో స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా సంఘం రూపొందించిన 2024 నూతన సంవత్సర డైరీని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రాజేంద్రబాబు ఆవిష్కరించగా, క్యాలెండర్‌ను పెన్షనర్స్ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రావు ఆవిష్కరించారు. మంగళవారం జరిగిన ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ఎం.బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించి పలు సమస్యలపై చర్చించి తీర్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఎంప్లాయీస్ హెల్త్‌కార్డులను అన్ని ఆసుపత్రుల్లో ఆమోదించి పెన్షనర్ల ఆరోగ్య సమస్యలు పరిష్కరించాలని, పేరివిజన్ కమిషన్‌ను వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను వెంటనే ఇవ్వాలని, స్పెషల్ టీచర్స్‌గా పనిచేసిన కాలాన్ని సర్వీస్‌లో లెక్కించాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ తీర్మానించారు.

ఈ సమావేశంలో వి.చక్రపాణి, ఇ.నర్సింహారెడ్డి, జగన్‌మోహన్, పద్మారావ్, బి.సత్యనారాయణ, పి.లచ్చయ్య, ఇ.నర్సింహ రెడ్డి, వీరస్వామి, పురుషోత్తంరావు, కె.మహేందర్ రాజు, కె.రాజమల్లు, బి.డేనియర్, కె.పురుషోత్తంరావు, సత్యనారాయణ, దేవదారి తదితరులు పాల్గొన్నారు.



















నకిలీ 'పోచంపల్లి'!

పోచంపల్లి ఇక్కత్ పేరిట ప్రింటింగ్ చీరలు

భూదాన్‌పోచంపల్లిలో విజిలెన్స్ తనిఖీలు

200 ప్రింటింగ్ చీరలు సీజ్

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

భూదాన్‌పోచంపల్లి, జనవరి 23: పోచంపల్లి ఇక్కత్ పేరిట విక్రయిస్తున్న 200 ప్రింటింగ్ చీరలను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రూ.30వేల విలువైన చీర రూ.1,200, రూ.7 వేల విలువైన చీర రూ.300కే విక్రయిస్తున్నట్లు గుర్తించారు. పోచంపల్లి ఇక్కత్ బ్రాండ్ పేరుతో నకిలీ పట్టు చీరలు అమ్ముతున్నారనే ఫిర్యాదుతో తెలంగాణ ఎన్‌ఫోర్స్‌మెంట్, హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్స్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశం ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు యాదాద్రి జిల్లా భూదాన్‌పోచంపల్లిలోని వస్త్ర దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. సూరత్ తదితర ప్రాంతాల నుంచి ప్రింటింగ్, పవర్‌లూమ్ మిల్లులపై తయారైన వస్త్రాలను చేనేత వస్త్రాలుగా, పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలుగా విక్రయిస్తున్న దుకాణదారులకు నోటీసులు జారీ చేసి వారి నుంచి వస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ - ఏకేఎల్‌బీ హ్యాండ్లూమ్ మార్కెట్‌లోని పలు వస్త్ర దుకాణాలను పట్టణంలోని ప్రధాన రహదారిపై గల మరికొన్ని వస్త్ర దుకాణాలపై దాడులు జరిపి నకిలీ చీరలు, ప్రింటింగ్ చీరలు, మిల్లు వస్త్రాలను సీజ్ చేశారు. పట్టణంలోని 12 దుకాణాల నుంచి సుమారు 200 ప్రింటింగ్ చీరలను స్వాధీనం చేసుకున్నారు. చేనేత రిజర్వేషన్ యాక్ట్‌ను ఉల్లంఘించడంతో పాటు పోచంపల్లి ఇక్కత్ చీరల డిజైన్లను ప్రింటింగ్ చేసిన వస్త్రాలను విక్రయించడం నేరమని వెంకటేశం చెప్పారు. చేనేత రక్షణ చట్టం సెక్షన్-6 కింద వారికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. జియోగ్రాఫికల్ ఇండికేషన్ యాక్ట్-జీఐపీ (పేటెంట్ హక్కులు) కలిగిన పోచంపల్లి చేనేత టైఅండ్‌డై ఇక్కత్ వస్త్రాల డిజైన్లను కొందరు బడా మిల్లు వ్యాపారులు ప్రింటింగ్ చేసి అతి చౌక ధరకు విక్రయిస్తూ తమకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ఇటీవల భూదాన్‌పోచంపల్లి సందర్శించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు చేనేత కార్మికులు విన్నవించుకున్నారు. ఇదే సమస్యపై 'పేటెంట్‌కు పోటు.. చేనేతకు చేటు' శీర్షికన ఈ నెల 15న 'ఆంధ్రజ్యోతి'లో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. నకిలీ చీరల విక్రయాలను నియంత్రించాలని తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెంకటేశం చెప్పారు.



వస్త్ర దుకాణాల్లో తనిఖీ నిర్వహిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వెంకటేశం

అవిశ్వాసానికి మద్దతుగా చేతులెత్తారు

భువనగిరి, నేరేడుచర్ల మునిసిపాలిటీల్లో నెగ్గిన తీర్మానాలు

- అవినీతి ఆరోపణలు చేస్తూ ప్రవేశపెట్టిన కౌన్సిలర్లు
- కొత్తగూడెంలో అవిశ్వాసానికి కలెక్టర్‌కు వినతి పత్రం
- మీర్‌పేటలోనూ తీర్మానం ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధం

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మునిసిపాలిటీలో అవిశ్వాసానికి మద్దతుగా చేతులెత్తిన కౌన్సిలర్లు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మునిసిపల్ రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. భువనగిరి జిల్లా భువనగిరి, సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మునిసిపాలిటీల్లో మంగళవారం పెట్టిన అవిశ్వాస తీర్మానాలు నెగ్గాయి. భువనగిరి మునిసిపాలిటీలో మొత్తం 35 మంది కౌన్సిలర్లు ఉండగా, స్థానిక ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉన్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో బీఆర్‌ఎ‌స్‌కు 15, కాంగ్రెస్‌కు 11, బీజేపీకి 7, ఇతరులు ఇద్దరు గెలిచారు. ప్రస్తుతం బీఆర్‌ఎస్ తరఫున 20, కాంగ్రెస్ నుంచి 9, బీజేపీ నుంచి ఆరుగురు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అవిశ్వాస తీర్మానానికి వీరిలో 31 మంది హాజరయ్యారు. తీర్మానాన్ని బలపరుస్తూ అంతా (బీఆర్‌ఎస్ 16, కాంగ్రెస్ 9, బీజేపీ 6) చేతులెత్తారు. దీంతో అవిశ్వాస తీర్మానం నెగ్గిందని ప్రిసైడింగ్ అధికారి ప్రకటించారు. సమావేశానికి చైర్మన్, వైస్‌చైర్మన్‌తోపాటు వారికి మద్దతుదారులైన ఇద్దరు బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. వ్యక్తిగత కారణాల పేరిట తీర్మానానికి ముందే చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య తమ పదవులకు రాజీనామా చేశారు. అలాగే, సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మునిసిపల్ చైర్మన్ జయబాబుపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఇక్కడ మొత్తం 15 వార్డులు ఉండగా.. 2020లో జరిగిన ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నుంచి ఏడుగురు, కాంగ్రెస్ నుంచి ఏడుగురు, సీపీఎం నుంచి ఒకరు గెలుపొందారు. తాజా రాజకీయ పరిణామాల్లో బీఆర్‌ఎస్ నుంచి ముగ్గురు, కాంగ్రెస్ నుంచి 10 మంది, సీపీఎం నుంచి ఒకరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇద్దరు ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. మంగళవారం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి హాజరైన 13 మందీ చేతులెత్తి మద్దతు తెలిపారు. దీంతో చైర్మన్ జయబాబుపై అవిశ్వాసం నెగ్గినట్లు ప్రిసైడింగ్ అధికారి, హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి ప్రకటించారు. ఎన్నికల సంఘం నుంచి అనుమతి వచ్చిన అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందని తెలిపారు. భువనగిరి, నేరేడుచర్ల మునిసిపాలిటీల్లో చైర్మన్లు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపిస్తూ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించడం గమనార్హం. ఇక, కొత్తగూడెం మునిసిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మిని తొలగించేందుకు అవిశ్వాస తీర్మానానికి అవకాశం కల్పించాలని కోరుతూ 22 మంది కౌన్సిలర్లు మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ డా. ప్రియాంక అలాకు వినతి పత్రం అందజేశారు. అలాగే, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేటలోనూ అవిశ్వాసానికి రంగం సిద్ధమవుతోంది. 2020లో జరిగిన ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ నుంచి ముగ్గురు సభ్యులే గెలిచారు. వారిలో ఒకరు బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ తరఫున 19 మంది, బీజేపీ తరఫున 16 మంది గెలిచారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముగ్గురు బీఆర్‌ఎస్, ఒక ఇండిపెండెంట్, మరో బీజేపీ సభ్యుడు కాంగ్రెస్‌లో చేరారు. దాంతో, ఆ పార్టీ బలం ఏడుకు చేరింది. బీజేపీకి ప్రస్తుతం 14 మంది సభ్యులు ఉన్నారు. తాజాగా, కాంగ్రెస్, బీజేపీ సభ్యులు ప్రతిపాదిస్తున్న అవిశ్వాస తీర్మానానికి బీఆర్‌ఎస్‌లోని మెజారిటీ సభ్యులు కూడా అంతర్గతంగా మద్దతు తెలుపుతున్నట్టు సమాచారం. అవిశ్వాసం నెగ్గితే బీజేపీకి మేయర్, కాంగ్రెస్‌కు డిప్యూటీ మేయర్ పదవి ఇవ్వాలని ఒప్పందం సైతం చేసుకున్నట్టు తెలిసింది.

యువకుడి చేతిలో పేలిన బాణసంచా

నేరేడుచర్లలో అవిశ్వాస తీర్మానం నెగ్గిన తర్వాత బయట కొందరు యువకులు బాణసంచా కాల్చారు. నేరేడుచర్లలోని రాజీవ్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్త అరిగెల రవి బాణసంచా కాల్చుతుండడంతో పొరపాటున అది చేతిలో పేలడంతో కుడిచేతి వేళ్లు తెగిపోయాయి. ప్రాథమిక చికిత్స అనంతరం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి, అక్కడి నుంచి హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు.

అవిశ్వాసాలకు వ్యతిరేకంగా అప్పీళ్లు

- హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించిన మునిసిపల్ చైర్‌పర్సన్‌లు
- ప్రభుత్వానికి నోటీసులు జారీ



హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): తమపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాలను అడ్డుకోవాలని కోరుతూ పలు మునిసిపాల్టీల చైర్‌పర్సన్‌లు, నగరాల మేయర్‌లు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. ఇప్పటికే సింగిల్ జడ్జి వీరి పిటిషన్‌లను కొట్టేయడంతో ఆ తీర్పుపై డివిజన్ బెంచ్‌లో అప్పీళ్లు దాఖలు చేశారు. చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్‌ల ధర్మాసనం ఈ పిటిషన్‌లను మంగళవారం విచారణకు స్వీకరిస్తూ ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. తమపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాన ప్రక్రియను అడ్డుకోవాలని కోరుతూ సదాశివపేట మునిసిపల్ చైర్‌పర్సన్ పి. జయమ్మ, జనగాం మునిసిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, ఆందోల్‌జోగిపేట మునిసిపల్ చైర్‌పర్సన్ గూడెం మల్లయ్య, ఆలేరు మునిసిపల్ చైర్‌పర్సన్ వి. శంకరయ్య, జవహర్‌నగర్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ మేకల కావ్య హైకోర్టులో అప్పీళ్లు దాఖలు చేశారు. పిటిషనర్‌ల తరఫున సీనియర్ న్యాయవాది కె. వివేక్ రెడ్డి వాదనలు వినిపిస్తూ తెలంగాణ మునిసిపాల్టీస్ యాక్ట్ - 2019 సెక్షన్ 37లో అవిశ్వాస తీర్మానాన్ని ఎలా ఆమోదించాలన్న విధానాన్ని పేర్కొనలేదని తెలిపారు. అవిశ్వాస తీర్మాన ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన తదుపరి చర్యల ప్రస్తావన లేదని తెలిపారు. అవిశ్వాస తీర్మాన ప్రక్రియకు సంబంధించిన స్పష్టమైన రూల్స్ ఆమోదం పొందే వరకు అప్పీలుదారులపై అవిశ్వాస తీర్మానం పెట్టడం చెల్లదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మునిసిపాల్టీస్ యాక్ట్ - 1965లోని సెక్షన్ 46కు విరుద్ధంగా కొత్త మునిసిపాల్టీ చట్టంలోని సెక్షన్ 37 ఉందని వివరించారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం వివరణ ఇవ్వాలని పేర్కొంటూ మునిసిపల్‌శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, డైరెక్టర్ కం కమిషనర్, మునిసిపాల్టీలు ఉన్న ఆయా జిల్లాల కలెక్టర్‌లకు నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది.

ఈ నెలాఖరులోనే 'అసెంబ్లీ సమీక్షలు'

బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం

గులాబి బాసును కలిసిన కేటీఆర్, హరీశ్

పార్లమెంట్ స్థానాల సమీక్షపై నివేదిక అందజేత

హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షను ఈ నెలాఖరులోనే నిర్వహించాలని బీఆర్‌ఎస్ పార్టీ నిర్ణయించింది. ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఈ మేరకు కేటీఆర్, హరీశ్‌రావుకు నిర్దేశించారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా బీఆర్‌ఎస్ సమీక్షలు సోమవారంతో ముగిశాయి. ఈ సమీక్షల్లో పలువురు నేతలు, కార్యకర్తల నుంచి వచ్చిన సలహాలు, సూచనలతో కూడిన నివేదికను ఇద్దరు నేతలు కేసీఆర్‌కు అందించారు. మంగళవారం వారిద్దరూ ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌కు వెళ్లి కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ స్థానాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షలపై చర్చ జరిగింది. ఈ సమీక్షలను ఫిబ్రవరి మొదటి వారంలో నిర్వహించాలని అనుకున్నా దాన్ని ఇంకొంత ముందుకు జరపాలని నిర్ణయించారు. ఈ నెలాఖరు నుంచే వాటిని ప్రారంభించాలని దానికి తగిన కార్యచరణ రూపొందించుకోవాలని కేసీఆర్ సూచించారు. ఈ సమీక్షలు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లోనే జరపాలని అనుకున్నారు. కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు పార్టీ సీనియర్ నేతలు హాజరవుతారు.

గొర్రెల స్కాం నిందితుడికి హైకోర్టులో ఎదురుదెబ్బ

- క్వాష్ పిటిషన్ డిస్మిస్

హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): గొర్రెల పెంపకం స్కాంలో నిందితునిగా ఉన్న మేడ్చల్ జిల్లా పశు సంవర్థకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ముంత ఆదిత్య కేశవ సాయికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. గొర్రెల పెంపకం పథకంలో అవినీతికి పాల్పడ్డారని, అక్రమంగా తప్పుడు ఖాతాల్లోకి నిధులను మళ్లించారంటూ గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను కొట్టేయడానికి మంగళవారం హైకోర్టు నిరాకరించింది. ఈ కేసుతో తనకు ఎటువంటి సంబంధం లేదని, గొర్రెల ఫిట్‌నెస్ పరిశీలన, సర్టిఫికెట్‌ల జారీ వంటి తనకు కేటాయించిన విధులను మాత్రమే తాను నిర్వహించానని ఆయన తెలిపారు. నిధులకు సంబంధించిన ఏ బాధ్యతలు తనకు లేవని, అందువల్ల కేసును కొట్టివేయాలని కోరుతూ ఏ-4గా ఉన్న ఆయన హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ మాధవీదేవి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ గత ఏడాది ఆగస్టులో లావాదేవీలు జరిగితే అదే ఏడాది డిసెంబరులో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత కేసు పెట్టారని పేర్కొన్నారు. ఈ కేసులో ఏ-1పై కఠిన చర్యలు తీసుకోవద్దని ఇదే హైకోర్టు ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో తనకు సైతం అవే ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఏసీబీ తరఫున న్యాయవాది విద్యాసాగర్ రావు వాదనలు వినిపిస్తూ.. గొర్రెల ట్యాగింగ్, లోడింగ్, ఫొటోగ్రఫీ, పోర్టల్‌లో వివరాల నమోదు వంటి విధులకు పిటిషనర్ బాధ్యుడని తెలిపారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. సోమవారం సాయంత్రమే ఈ కేసును ఏసీబీకి అప్పగించినట్టు ప్రభుత్వం పేర్కొందని, ఈ దశలో జోక్యం చేసుకోవడం భావ్యం కాదని పేర్కొంటూ క్వాష్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించింది.

కాంగ్రెస్‌లో పోటాపోటీ!

లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక కసరత్తు ముమ్మరం.. నెలాఖరులో పీఈసీ భేటీ.. 2, 3 పేర్లు కేంద్రానికి

- ఖమ్మం నుంచి అయితే సోనియా.. లేకుంటే నువ్వా.. నేనా?
- రేసులో రేణుకా చౌదరి, పొంగులేటి సోదరుడు, ఇతరులూ
- నల్లగొండ, భువనగిరిల్లో ముగ్గురు నేతల ప్రయత్నాలు
- మల్కాజిగిరి సీటుపై కుసుమ్, మైనంపల్లి, ఇతరులూ ఆశ
- నిజామాబాద్‌లో దిల్ రాజు?
- వరంగల్‌లో అద్దంకి దయాకర్?

హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 నియోజకవర్గాల్లో కనీసం 12 సీట్లు గెలుచుకోవాలన్న లక్ష్యంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. ఆ దిశగా దీటైన అభ్యర్థుల ఎంపికపై కసరత్తును ముమ్మరం చేసింది. సామాజిక సమీకరణలు, గెలుపు అవకాశాలు, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను పరిగణనలోకి తీసుకుని పార్టీ ముఖ్య నాయకులు ప్రాథమికంగా ఒక అవగాహనకు వచ్చినట్లు తెలుస్తోంది. నెలాఖరులో జరిగే ప్రదేశ్ ఎన్నికల కమిటీ(పీఈసీ) సమావేశంలో చర్చించి.. నియోజకవర్గానికి ఇద్దరు లేదా ముగ్గురు చొప్పున పేర్లను కేంద్ర ఎన్నికల కమిటీకి పంపనున్నట్లు చెబుతున్నారు. వీటిలో ఖమ్మం స్థానానికి పోటీ తీవ్రంగా ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పోటీ చేయాలంటూ ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీని కోరుతూ టీపీసీసీ ఇప్పటికే తీర్మానాన్ని ఆమోదించి పంపిన సంగతి తెలిసిందే. ఆరోగ్య పరిస్థితుల రీత్యా ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలా.. వద్దా అన్న సందిగ్ధంలో సోనియా ఉన్నట్లు చెబుతున్నారు. పోటీకి ఆమె అంగీకరిస్తే ఖమ్మం నుంచే పోటీ చేయించాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే ఒక స్పష్టతకు వచ్చింది. ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉండాలని ఆమె నిర్ణయించుకుంటే ఇక్కడ అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఖమ్మం టికెట్ తనకే దక్కుతుందన్న ధీమాతో కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి ఉన్నారు. మరో వైపు, తన సోదరుడు ప్రసాద్‌రెడ్డికి ఖమ్మం టికెట్ ఇప్పించుకునేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాకు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ వ్యాపారవేత్త వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ దక్కని మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వర్‌రావు, పాలేరు నియోజకవర్గ నేత రాయల నాగేశ్వర్‌రావు తదితరులూ తమవంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇక, అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట టికెట్ దక్కని పటేల్ రమేశ్ రెడ్డికి లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ టికెట్ హామీ ఇచ్చారు. ఇక్కడి నుంచి పోటీకి తాను సిద్ధమని మాజీ మంత్రి జానారెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఆయనకు నల్లగొండ టికెట్ ఇస్తే.. రమేశ్ రెడ్డిని భువనగిరి నుంచి పోటీ చేయించే అవకాశం ఉన్న ట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కానీ, భువనగిరి టికెట్‌పైనే ఆశలు పెట్టుకుని టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్ రెడ్డి కొద్ది నెలులుగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నల్లగొండ, భువనగిరి సీట్లు ఎట్లా సర్దుబాటు చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. మల్కాజిగిరి నుంచి టీపీసీసీ మాజీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కుసుమ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పేర్లు పరిశీలనలో ఉన్నాయి. వీరిద్దరూ కాకుండా అనూహ్యంగా కొత్త పేర్లు కూడా తెరపైకి వచ్చే అవకాశం ఉంది. దావోస్ పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి వెళ్లే ముందు సదరు నేతలు ఆయన్ను కలిసి మల్కాజిగిరి సీటును తమకు కేటాయించాలంటూ కోరారు. ఆ నియోజకవర్గం ఇన్‌చార్జిగా ఉన్న తుమ్మల నాగేశ్వర్‌రావునూ వారు కలిసి అభ్యర్థించారు. హైదరాబాద్ నుంచి టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అజారుద్దీన్, పార్టీ నేత ఫిరోజ్ ఖాన్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. మహబూబ్‌నగర్ నుంచి ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి, ప్రముఖ ఫార్మా కంపెనీ అధినేత ఒకరి పేరు ప్రధానంగా పరిశీలనలో ఉంది. నిజామాబాద్ నుంచి ప్రముఖ సినీ నిర్మాత దిల్‌రాజు పేరు ప్రధానంగా పరిశీలిస్తున్నారు. జహీరాబాద్ నుంచి సురేశ్ షెట్కార్, మహబూబాబాద్ నుంచి కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. మహబూబాబాద్ సీటును లంబాడాలకు కేటాయిస్తున్న నేపథ్యంలో ఆదిలాబాద్ సీటును ఆదివాసీ నేతకు కేటాయించే అవకాశం ఉంది. ఇక, ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాలకు సంబంధించి నాగర్‌కర్నూల్ నుంచి ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, వరంగల్ నుంచి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, పెద్దపల్లి నుంచి గడ్డం వివేక్ కుమారుడు వంశీ పేర్లు ప్రధానంగా పరిశీలిస్తున్నారు.



రేపు బూత్ లెవల్ ఏజెంట్లతో ఖర్గే సమావేశం

లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న కాంగ్రెస్.. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించిన బూత్ లెవల్ ఏజెంట్లతో గురువారం ఎల్బీ స్టేడియంలో సమావేశం నిర్వహిస్తోంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సమావేశం జరగనుంది. దీనికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరు కానున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, పార్టీ ముఖ్య నేతలూ పాల్గొననున్న ఈ భేటీలో లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై బూత్ లెవల్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేయనున్నారు. సమావేశానికి తరలి రావాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం వారికి పిలుపునిచ్చారు.

తెలంగాణలోనే రిచెస్ట్.. రంగారెడ్డి జిల్లా

2,3 స్థానాల్లో హైదరాబాద్, సంగారెడ్డి

తలసరి ఆదాయం ఆధారంగా గుర్తింపు

తెలంగాణ ఎకానమీ -2023 నివేదిక

హైదరాబాద్, జనవరి 23 : రాష్ట్రంలోనే అత్యంత ధనిక జిల్లాగా రంగారెడ్డి జిల్లా నిలిచింది. తెలంగాణ ఎకానమీ-2023 పేరిట రాష్ట్ర ప్రణాళికా విభాగం ఓ నివేదిక విడుదల చేసింది. ఇందులో తలసరి ఆదాయం ప్రకారం రాష్ట్రంలోనే అత్యంత ధనిక జిల్లాల జాబితాను పేర్కొంది. అత్యధిక తలసరి ఆదాయం కలిగిన జిల్లాల జాబితాలో రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాలు వరుసగా తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, నల్లగొండ, మహబూబ్‌నగర్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలు వరుసగా ఆ తర్వాతి స్థానాలు దక్కించుకున్నాయి.

తెలంగాణ ఎకానమీ-2023 ప్రకారం రంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం రూ.8,15,996. రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ జిల్లా తలసరి ఆదాయం రూ. 4,03,214. మూడో స్థానంలో నిలిచిన సంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం రూ. 3,08,166గా ఉంది. ఈ గణాంకాల ప్రకారం హైదరాబాద్ వాసుల కంటే రంగారెడ్డి జిల్లా వాసులే ఎక్కువ ఆదాయం ఆర్జిస్తున్నారు. ఐటీ హబ్ కారణంగానే రంగారెడ్డి రిచెస్ట్ జిల్లాగా మారిందని నిపుణులు చెబుతున్నారు. స్థూల జిల్లా దేశీయోత్పత్తి (జీడీడీపి) పరంగా కూడా తెలంగాణలోని జిల్లాల జాబితాలో హైదరాబాద్ రెండో స్థానంలో ఉంది. జిల్లా తలసరి ఆదాయం ఆ ప్రాంతంలోని వ్యక్తుల సంవత్సర సగటు ఆదాయాన్ని తెలియజేస్తోంది. ఇక, తలసరి ఆదాయం ఆధారంగా దేశంలో టాప్-10 ధనిక రాష్ట్రాల జాబితాలో తెలంగాణ మూడో స్థానంలో ఉంది. ఈ జాబితాలో సిక్కిం మొదటి స్థానంలో ఉండగా.. గోవా రాష్ట్రం రెండో స్థానంలో ఉంది.

SANKRANTI KING విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ఎస్2 నోమ - మల్లాపూర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్వ - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
లక్ష్మీనరసింహ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్

ACTION PACKED EMOTIONAL ENTERTAINER విజయవంతమైన 2వ వారం



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ఎస్2 నోమ - మల్లాపూర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్వ - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
లక్ష్మీనరసింహ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్

వేర్వేరు కారణాలతో ముగ్గురి ఆత్మహత్య

కోల్‌సిటీ, జనవరి 23: గోదావరిఖని తిలక్‌నగర్‌లో నివాసముండే జంగా మణమ్మ(39) అనే గృహిణి అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నది. మణమ్మ భర్త భాస్కర్‌రెడ్డి గౌతమినగర్‌లోని ఒక ప్రైవేట్ పరిశ్రమలో కూలీగా పని చేస్తున్నాడు. వీరికి ఇద్దరు కూతుర్లు. పెద్ద కూతురు అశ్వితకు మూడేళ్ల క్రితం వివాహం అయ్యింది. చిన్న కూతురు అపర్ణకు 2022లో వివాహం జరుగగా ఆమె వివాహ అవసరాల కోసం ఎఫ్‌సీఐ గౌతమి నగర్‌కు చెందిన కొమురయ్య అనే వ్యక్తి రూ.1లక్ష అప్పుగా తీసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో డబ్బులు సకాలంలో తిరిగి ఇవ్వకపోవడంతో కొమురయ్య కుటుంబ సభ్యులతో సోమవారం మణమ్మ ఇంటికి వచ్చి డబ్బులు అడిగాడు. ఈ సందర్భంగా వాగ్వాదం చోటు చేసుకున్నది. వారికి వాయిదా చెప్పి పంపిన ఆమె మనస్థాపంతో సాయంత్రం గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నం చేయగా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందింది. ఆమె పెద్ద కూతురు అశ్విత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గోదావరిఖని వన్‌టౌన్ ఎస్‌ఐ స్వామి పేర్కొన్నారు.

కోల్‌సిటీ, జనవరి 23: తన ప్రేమ విఫలమైందని మంచిర్యాలకు చెందిన ఎండీ సలీం(30) అనే వ్యక్తి సోమవారం పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు పేర్కొన్నారు. మంచిర్యాలలో ఆర్‌టీసీ బస్సు ఎక్కిన సలీం పురుగుల మందు తాగుతూ సోషల్ మీడియాలో మిత్రులకు మెసేజ్ పెట్టాడని, గోదావరిఖనికి వచ్చేసరికి తాను పురుగుల మందు తాగానని చెప్పడంతో తోటి ప్రయాణికులు అతన్ని బస్టాండ్‌లో దింపారు. గోదావరిఖనిలోని బంధువులు అతడిని వరంగల్ ఎంజీఎంకు తరలించగా, చికిత్స పొందుతూ మృతిచెందినట్టు పోలీసులు పేర్కొన్నారు.

పెద్దపల్లి రూరల్, జనవరి 23 : పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామానికి చెందిన జక్కుల రమేష్ (35) మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. ఏ కారణంతో ఆత్మహత్య చేసుకున్నాడో తెలియడం లేదు. ఈ సంఘటనపై పెద్దపల్లి పోలీసులకు సమాచారం అందగా విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి వృద్ధురాలు మృతి

ధర్మారం, జనవరి 23: ధర్మారం మండలం కటికెనపల్లి గ్రామానికి చెందిన మాస్కం లక్ష్మి(70) మంగళవారం ప్రమావదశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతిచెందింది. లక్ష్మి ఇంటి వద్ద నుంచి తన పంట పొలానికి నీరు పెట్టడానికి వెళ్లింది. తిరిగి తన తల్లి ఇంటికి రాకపోవడంతో కుమారుడు రమేష్ పొలం వద్దకు వెళ్లి చూడగా బావిలో శవమై కనిపించింది. పొలానికి నీరు పెట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి వ్యవసాయ బావిలో పడి లక్ష్మి మృతిచెందిందని ఆమె కుమారుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో రైతు మృతి

సుల్తానాబాద్, జనవరి 23 : మండలంలోని సుద్దాల గ్రామంలో తంగెళ్ల చంద్రయ్య (59) అనే రైతు తన పొలం వద్ద అనుమానాస్పదంగా మృతిచెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రయ్య తన పొలం వద్దకు సోమవారం సాయంత్రం వెళ్లి రాత్రి తిరిగి రాలేదు. అతని కుమారుడు పొలం వద్దకు వెళ్లిచూడగా అపస్మారక స్థితిలో చంద్రయ్య పడిపోయి ఉన్నాడు. ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు. పొలం వద్ద ఏదైనా పాము లేదా ఇతర విషపురుగుల కాటువల్లనో లేక పురుగుల మందు తాగడం వల్లనో మృతిచెంది ఉంటాడన్న అనుమానాన్ని వ్యక్తంచేస్తూ మృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృతుడికి భార్య రాజేశ్వరితో పాటు కొడుకు, కూతురు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గోదావరిలో యువకుడి గల్లంతు

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 23: గోదావరి నదిలో దూకిన యువకుడు గల్లంతైన ఘటన మంగళవారం గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఖని తిలక్‌నగర్‌కు చెందిన అజీముద్దీన్(32) బ్రిడ్జి మీద నుండి నదిలో దూకాడు. యువకుడిని గమనించిన బోట్ పోస్టు సిబ్బంది జాలర్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.

పాఠశాలలో చేతిరాత పోటీలు

కాల్వశ్రీరాంపూర్, జనవరి 23: మండలంలోని మల్యాల ఉన్నత పాఠశాలలో మంగళవారం హ్యాండ్ రైటింగ్ డే సందర్భంగా విద్యార్థులకు చేతిరాత పోటీలు నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు రాపర్తి శరణ్య మొదటి బహుమతి, రాపర్తి అక్షయ రెండవ బహుమతి, ఎదుళ్ల అక్షిత, సల్ల శ్రీనిత, మామిడి శ్రీవర్షిత్ కన్సోలేషన్ బహుమతులు అందుకున్నారు. ప్రతిభకనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్‌తో పాటు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం జీఎం మధు, ఉపాధ్యాయులు దిడ్డి సతీష్, బండి ప్రభాకర్, కేశవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, ధర్మరాజు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన ఏవో

జూలపల్లి, జనవరి 23 : మండల కేంద్రంలోని వరి, మొక్కజొన్న పంటలను మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష మంగళవారం సంబంధిత రైతులతో కలిసి పంటలను పరిశీలించారు. వరి, మొక్కజొన్న పంటల్లో వ్యాపిస్తున్న పురుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రతలను రైతులకు వివరించారు. వెంట ఏఈవోలు రాకేష్, కిరణ్మయి, శ్రీవాణి తదితరులు ఉన్నారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి



నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఏబీవీపీ నాయకులు



కాల్వశ్రీరాంపూర్‌లో పూలమాల వేస్తున్న ఎంపీపీ సంపత్

పెద్దపల్లి కల్చరల్, జనవరి 23 : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఏబీవీపీ పెద్దపల్లి నగర శాఖ ఆధ్వర్యంలో పరాక్రమ దివస్ ఉత్సవాలు నిర్వహించారు. నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ మరణం లేని మహావీరుడు, భరత మాత ముద్దుబిడ్డ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తిగా దేశంకోసం యువత తెగించి పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటీష్ పాలకుల గుండెల్లో సింహం వలే నిద్రించారని తెలిపారు. యువతలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన స్ఫూర్తిప్రదాతగా అభివర్ణించారు. జైహింద్ నినాదంతో నరనరాన దేశభక్తిని నింపి, అజాద్ హింద్ ఫౌజును స్థాపించిన నేతాజీ చరిత్రను ప్రతీ ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ నగర కార్యదర్శి అజయ్, జోనల్ ఇన్‌చార్జి అరవింద్, నాయకులు సాయి తేజ, శ్రీ దత్త, గణేష్, మధుకర్, బన్నీ, అభిరామ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా కేంద్రంలోని శుభాష్‌నగర్‌లోగల నేతాజీ విగ్రహానికి చత్రపతి యువసేన ఆధ్వర్యంలో పూలమాల వేసి నినాదలు చేశారు. అనంతరం. చత్రపతి యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు శివంగారి సతీష్ విలేకరులతో మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశం విడిచి వెళ్లి ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సంస్థను స్థాపించి బ్రిటిష్ వారిపైన అలుపెరుగని పోరాటం చేసి దేశ స్వాతంత్ర్యంలో కీలక భూమిక పోషించిన మహానేత అని కొనియాడారు. యువకులు ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చత్రపతి యువసేన నాయకులు శివంగారి రాజేష్, అభినయ్, మాటూరి హరీష్, మహేష్, తిరుమల్ రావు, వేణు గౌడు, వెంకటేష్ రావు, మల్ల రెడ్డి, శ్రవణ్, రిషికేష్, తదితరులు పాల్గొన్నారు. పెద్దపల్లి పట్టణంలోని సుభాష్‌నగర్‌లోగల నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి జేఎన్‌టీయూటీహెచ్ రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పెద్దపల్లి రూరల్, జనవరి 23 : మండలంలోని పెద్దబొంకూర్‌లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో జగన్, శ్రీనివాస్, కృష్ణమాచారి, వెంకటేష్, రాజు, సత్యనారాయణలున్నారు.

కాల్వశ్రీరాంపూర్, జనవరి 23: మండల కేంద్రంతోపాటు మంగపేటలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను నిర్వహించారు. మంగపేట గ్రామపంచాయతీ ముందు సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి ఎంపీపీ నూనేటి సంపత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర మంగసదానందం, ఒడ్నాల శ్రీనివాస్, ఉప్పుల కుమార్, తాత సాయికిరణ్‌యాదవ్, ఒడ్నాల రాజేష్ తొట్ల రవి, ఆషాడపు సురేష్, సాగర్, పురుషోత్తం, రాజు, హరీష్, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, జనవరి 23 : వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం మంగళవారం నాడు భక్తులతో కిటకిటలాడింది. మేడారం సమ్మక్కసారక్క జాతరకు వెళ్లడానికి ముందు ఆనవాయితీ ప్రకారం సోమవారం నాడు రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే నైవేద్యం వండి బోనం తయారుచేశారు. ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకొని బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం చెల్లించేందుకు భారీ సంఖ్యలో జనం తరలి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి సుమారు రెండు గంటలకు పైగా సమయం పట్టింది.



బోనాలతో బారులుదీరిన భక్తులు

రాజన్న సేవలో ఎమ్మెల్సీ దండె విఠల్

వేములవాడ, జనవరి 23: వేములవాడ రాజరాజేశ్వర స్వామివారిని ఆదిలాబాద్ జిల్లాకు చెందిన శాసనమండలి సభ్యుడు దండే విఠల్ దర్శించుకున్నా రు. మంగళవారం నాడు ఆయన కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఎమ్మెల్సీని అర్చకులు ఆశీర్వదించారు. ఆలయ ప్రొటోకాల్ విభాగం సూపరింటెండెంట్ సిరిగిరి శ్రీరాములు స్వామివారి ప్రసాదం అందజేశారు.

మూడు చిట్‌ఫండ్స్‌పై కేసులు నమోదు

కరీంనగర్ క్రైం, జనవరి 23: చిట్ పూర్తి అయినప్పటికీ సభ్యులకు డబ్బులు ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్న కరీంనగర్‌లోని మూడు చిట్‌ఫండ్స్‌పై కేసులు నమోదు చేశామని రెండో ఠాణా సీఐ వెంకటేష్ తెలిపారు. కరీంనగర్‌లో శుభనందిని చిట్ ఫండ్స్‌లో 2017 నుంచి 50నెలల చిట్ వేసి, 42 నెలల తరువాత చిట్‌ను ఎత్తుకోగా ఇప్పటి వరకు డబ్బులు ఇవ్వలేదని బాధితుడు చిట్టంపల్లి సత్యం ఫిర్యాదుతో డిప్యూటీ జనరల్ మేనేజర్ తిరుపతిపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. భవిత చిట్‌ఫండ్స్‌లో 5లక్షల చిట్ వేసి పూర్తి అయినప్పటికీ ఇంకా రూ.2.5 లక్షలు ఇవ్వలేదని బాధితుడు ఎగ్గెడి శ్రీనివాస్ ఫిర్యాదుతో చిట్‌ఫండ్ యజమాని తాటిపల్లి శ్రీనివాస్‌పై కేసు నమోదు చేశామన్నారు. అక్షర చిట్‌ఫండ్స్‌లో 10 లక్షల చిట్ వేయగా ఇంకా రూ.7.4 లక్షలు ఇవ్వలేదని బాధితురాలు చాడ లక్ష్మి ఫిర్యాదుతో చిట్‌ఫండ్స్ యజమాని, చిట్ వేయించిన ఐల రవీందర్‌రెడ్డిలపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

చదరంగ పోటీలకు ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్ 23: తమిళనాడు రాష్ట్రంలోని భారతిదాసన్ యూనివర్సిటీలో ఈనెల 25 నుంచి 29వరకు జరగనున్న దక్షిణ భారత అంతర యూనివర్సిటీ చదరంగ పోటీలకు జిల్లా కేంద్రంలోని జీనియస్ చదరంగ అకాడమి క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈనెల 9న జరిగిన చదరంగ పోటీల్లో జేఎన్‌టీయూ నుంచి ఎం.అభిరాం, ఎస్.వరుణ్‌తేజ్, శాతవాహన యూని వర్సిటీ నుంచి రవిక్‌వర్దన్, నితిన్‌లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి దక్షిణభారత చదరంగ పోటీలకు ఎంపికయ్యారని జీనియస్ చెస్ అకాడమి కోచ్ కంకటి అనూప్‌కుమార్ తెలిపారు.

ఖాలిద్‌కు జాతీయ పురస్కార ప్రదానం

కరీంనగర్ కల్చరల్, జనవరి 23: గిడుగు రామమూర్తి పంతులు వర్ధంతి సందర్భంగా సోమవారం రాత్రి హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని రామమూర్తి పంతులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కవి సమ్మేళనంలో జిల్లా కేంద్రానికి చెందిన రచయిత ఎండి ఖాలిద్‌కు 'గిడుగు' జాతీయ పురస్కారం ప్రదానం చేశారు. ఖాలిద్‌కు పలువురు అభినందలు తెలిపారు.

పెద్దపల్లి కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వాలని మంత్రికి వినతి

పెద్దపల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువగా ఉన్నందున కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ తనకే ఇవ్వాలని పార్టీ సీనియర్ నాయకులు బూడిద మల్లేష్ పార్లమెంట్ ఇన్‌చార్జి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం మంత్రిని హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్టీ టిక్కెట్ తనకు ఇవ్వాలని మల్లేష్ మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు.

నేడు ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

కోల్‌సిటీటౌన్, జనవరి 23: గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్యాంకింగ్, ఇతర సంస్థలలో ఉద్యోగాల భర్తీ కోసం బుధవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఖాజాజహీర్ అహ్మద్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జి.సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. మేళాలో ఐసీఐసీఐ, యాక్సిస్, యూనిటీ, యస్‌బ్యాంక్, టైమ్స్‌ప్రో, డెలివరీ, ఫ్లిక్‌కార్ట్ వంటి సంస్థల ప్రతినిధులు హాజరై అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేస్తాయన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఆకర్షణీయమైన వేతనాలు, ప్రోత్సాహకాలు ఉంటాయని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యవత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంట ర్వ్యూకు హాజరై అభ్యర్థులకు 26 సంవత్సరాల వయస్సులోపు ఉండాలన్నారు. డిగ్రీ విద్యార్హత ఉండాలని, ఎస్‌ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ, ఆధార్‌కార్డులతో ఉదయం 10గంటలకు కళాశాలలో హాజరుకావాలని వారు సూచించారు.

బాధిత కుటుంబానికి మిత్ర బృందం ఆర్థిక సహాయం

ధర్మారం, జనవరి23: మండల కేంద్రానికి చెందిన కైలాస రాజు అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా మంగళవారం ఆయన సతీమణి రూపారాణి పదో తరగతి మిత్ర బృందం వారి కుటుంబాన్ని కలసి చికిత్స కోసం ఆర్థిక సహాయం అందజేశారు. రాజు అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన సతీమణి మిత్ర బృందం కలిసి రూ. 23వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆపదలో తమ కుటుంబానికి అండగా నిలిచిన తన చిన్న నాటి స్నేహితులకు రూపారాణీ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో ఓరెం చిరంజీవి, కాల్వ తిరుపతి, కొత్తకొండ సత్యనారాయణ, గందం రాజయ్య, బద్రి మధుసూదన్, బ్రహ్మం తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ధర్మారం, జనవరి23: మండల కేంద్రంలో మంగళవారం కరీంనగర్‌లోని సన్‌సైన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ పూస్కూరి జితెందర్‌రావు ప్రారంభించారు. శిబిరంలో 200మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, ఎంపీటీసీ సభ్యుడు తుమ్మల రాంబాబు, ఉప సర్పంచ్ ఆవుల లత, హాస్పిటల్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయాలి



నేత్రదాత కుటుంబానికి ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులు

ఓదెల, జనవరి 23 : ప్రతి ఒక్కరూ నేత్రదానం చేస్తే అంధత్వం లేని గ్రామాలుగా అవతరిస్తాయని సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మేర్గు భీష్మచారి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గొర్ల శ్రీనివాస్ సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా భీష్మాచారి మాట్లాడుతూ శ్రీనివాస్ నేత్రాలతో మరో ఇద్దరి అంధులకు చూపు వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు టి.శ్రావణ్‌కుమార్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, కృతం వెంకన్న, మల్లేష్, రమేష్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు సర్టిఫికెట్లు పంపిణీ

సుల్తానాబాద్, జనవరి 23: స్థానిక శ్రీవాణి కళాశాల, గణ సొసైటీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఆన్‌లైన్‌లో జరిగిన రిటైల్ సేల్స్ అసోసియేట్ కోర్సు పూర్తి చేసుకున్న వారికి మంగళవారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. 30 మంది విద్యార్థులకు రెండు నెలల ఉచిత శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ శ్రీవాణి కళాశాలలో పదో తరగతి పూర్తయిన దివ్యాంగులకు వివిధ కోర్సులలో ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. అంగవైకల్యం అనేది లక్ష్య సాధనకు అడ్డు కాకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, ట్రైనింగ్ ఇన్‌చార్జి సౌజన్య, ట్రైనర్లు శ్వేత, నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

రెండు రేషన్ షాపులు సీజ్

సుల్తానాబాద్, జనవరి23: సుల్తానాబాద్ మండలం రేగడిమద్దికుంట గ్రామంలోని రెండు చౌకధరల దుకాణాలను అధికారులు మంగళవారం సీజ్ చేశారు. ఈ రెండు చౌకధరల దుకాణాలలో ఉన్న ప్రజా పంపిణీ బియ్యం నిల్లలు తేడాగా ఉన్నాయి. అధికారుల తనిఖీలలో ఈ రెండు చౌకధరల దుకాణాల్లో 44 క్వింటాళ్ల బియ్యం వ్యత్యాసం ఉన్నందున సీజ్ చేసినట్లు తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.

సమ్మక్క సారలమ్మ జాతర పనులు ప్రారంభం

ఓదెల, జనవరి 23: వచ్చే నెల 21 నుంచి 24 వరకు నిర్వహించనున్న సమ్మక్క, సారలమ్మ జాతర ఏర్పాటుకు పనులు ప్రారంభమయ్యాయి. కొలనూర్ గుట్టల్లో సమ్మక్క సారలమ్మ జాతర స్థలం వద్ద కార్మికులు శుభ్రత పనులను చేపట్టారు. జాతర ప్రాంగణంలోని ముళ్లపొదలను, చెత్తను, రాళ్లను తొలగిస్తూ విగ్రహ ప్రతిష్ఠ స్థలంలో మరమ్మతులు నిర్వహించారు. ఈసారి సమ్మక్క, సారలమ్మ జాతరకు భక్తులంతా అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున ఏర్పాట్లను వేగవంతంగా నిర్వహిస్తున్నారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత



విజేతలకు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్

రామగిరి, జనవరి 23: అయోధ్య రామ మందిరంలో బాల రాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా మండలంలోని కల్వచర్ల గ్రామపంచాయతీలో జీవీఆర్ సేన ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించి ముగ్గుల పోటీల విజేతలకు మంగళవారం బహుమతులను అందజేశారు. సర్పంచ్ గంటపద్మ ముఖ్యఅతిథిగా హాజరై అయోధ్య రామమందిర చిత్రాలతో కూడిన ముగ్గులు వేసిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ ముగ్గుల పోటీల్లో ముస్లిం యువతి ఎండి అస్మా వేసిన ముగ్గు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో ఎంపీటీసీ కొట్టే సందీప్, ఉపసర్పంచ్ వేము కనకయ్య, మాజీ ఉపసర్పంచ్ ముచ్చకుర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొలిపాక సారయ్య, జీవీఆర్ సేన సభ్యులు మేకల మారుతీ, మామిడిహరీష్, అంజి, కొయ్యడ స్వామి పాల్గొన్నారు.

యథేచ్ఛగా నాటు సారా విక్రయం

-పట్టించుకోని అధికారులు

ఓదెల, జనవరి 23: మండలంలోని పలు గ్రామాల్లో నాటుసారా విక్రయ కేంద్రాలు బెల్ట్ షాపులను మరిపిస్తున్నాయి. ఓదెల, కొలనూర్, నాంసానిపల్లి, రూపునారాయణపేట, గుంపుల, గూడెం, కొమిర తదితర గ్రామాల్లో ఎక్కడ చూసినా తాగి పారేసిన నాటసారా ప్యాకెట్లు దర్శనమిస్తున్నాయి. గ్రామాల్లోనే కొందరు వ్యక్తులు స్వయంగా గుడుంబాను తయారు చేసి ప్యాకెట్లలో నింపుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకొని పలువురు కోరుతున్నారు.



కారుణ్య నియామక ప్రక్రియను కొనసాగించండి



సమావేశంలో పాల్గొన్న ఫోరం నాయకులు

గోదావరిఖని, జనవరి 23:సింగరేణిలో ఐదు నెలలుగా నిలిచిపోయిన కారుణ్య నియామకాల ప్రక్రియను వెంటనే కొనసాగించాలని సింగరేణి మజ్దూర్ బదిలీ వర్కర్స్ ఫోరం అధ్యక్షుడు కొప్పుల శ్రీనాథ్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గోదావరిఖనిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు మెడికల్ అన్‌ఫిట్ అయి ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్నా కూడా వారికి ఇప్పటి వరకు జాబ్ ఆర్డర్లు ఇవ్వలేదని, అంతే కాకుండా సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులకు డిపార్ట్‌మెంట్ పరీక్షల ద్వారా ఖాళీలను పూర్తిచేసి ఐదు నెలలు అయినా వారికి ప్రమోషన్లు ఇవ్వకుండా పక్కన పెట్టారని ఆరోపించారు. సింగరేణిలో ఇంటర్నల్ ఎలక్ట్రిషియన్, కెమిస్ట్రీ, ప్రొగ్రామర్ తదితర ఉద్యోగాలకు సంబంధించి పరీక్ష పూర్తయి ఏడాది అయినా ఇప్పటి వరకు వారికి పోస్టింగ్‌లు ఇవ్వడం లేదన్నారు. సింగరేణిలో ఎక్స్‌టర్నల్ క్లర్క్‌ల పేరిట 146మంది ఉద్యోగులను కంపెనీ రిక్రూట్‌మెంట్ చేసుకున్నదని, అభ్యర్థులు రెండు రోజులు విధులు నిర్వహించారని, అనూహ్యంగా వారిని అనుమతించకుండా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు వేచి చూడాలంటూ జీఎం కార్యాలయాలకు యాజమాన్యం ఆదేశాలు జారీ చేసిందన్నారు. మెడికల్ బోర్డు ప్రక్రియ, ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్ ఉద్యోగాలపై సీఎండీ వెంటనే స్పందించాలని కోరారు. గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ నాయకులు సంబంధిత అంశాలపై వెంటనే స్పందించాలని కోరారు. ఈ సమావేశంలో మల్లికార్జున్, కరుణాకర్, క్రాంతి కుమార్, శివారెడ్డి పాల్గొన్నారు.

దుమ్ము నియంత్రణ చర్యలు చేపట్టాలి

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 23: ఓసీపీ-3 ప్రాజెక్టు నుంచి వచ్చే దుమ్మును నియంత్రించే చర్యలు తీసుకోవాలని కోరుతూ వీర్లపల్లె గ్రామస్థులు మంగళవారం సీహెచ్‌పీ ఇన్‌చార్జి సదానందంకు వినతిపత్రాన్ని అందజేశారు. సీహెచ్‌పీ ప్లాంట్ నుంచి కోల్‌డస్ట్, బ్లాస్టింగ్ సమయంలో వచ్చే దుమ్ము కారణంగా గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్టు తెలిపారు. కోల్ డస్ట్‌తో గ్రామంలోని ఇళ్లలో నల్లటి దుమ్ము పేరుకుపోతున్నట్టు వివరించారు. గ్రామస్తులు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారని, ఇతర అనారోగ్య సమస్యలకు కోల్‌డస్ట్ కారణం అవుతున్నట్టు వివరించారు. గ్రామం దిశగా దుమ్ము రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మాజీ కౌన్సిలర్ గూళ్ళ మల్లికార్జున్, సురేష్, సమ్మయ్య, కనకరాజు, రాజయ్య, ఎల్లయ్య, మొండి, జంగిలి కుమార్, సతీష్, రాజు ఉన్నారు.

పకడ్బందీగా మెడికల్ బోర్డు నిర్వహణ

- అక్రమాలకు పాల్పడే ఉద్యోగులను డిస్మిస్ చేస్తాం - మోసం చేసే వారిపై క్రిమినల్ కేసులు

- రంగంలోకి అవినీతి నిరోధక శాఖ అధికారులు - ఏసీబీ ఉన్నతాధికారులతో సీఎండీ సమీక్ష



ఏసీబీ అధికారులతో మాట్లాడుతున్న సీఎండీ బలరాంనాయక్

గోదావరిఖని, జనవరి 23: సింగరేణిలో మెడికల్ బోర్డు ప్రక్రియలో అక్రమాలు జరుగకుండా పకడ్బందీగా బోర్డును నిర్వహించేందుకు కసరత్తు చేపడుతున్నట్టు, పారదర్శకంగా ఇన్‌వ్యాలిడేషన్‌ను నిర్వహించనున్నట్టు సింగరేణి సీఎండీ బలరాంనాయక్ స్పష్టం చేశారు. మంగళవారం ఏసీబీ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఏసీబీ డీజీపీ సీవీ ఆనంద్ బలరాంనాయక్‌ను కలిశారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న సింగరేణి కార్మికులు వైద్యపరంగా పరీక్షించి ఇన్‌వ్యాలిడేషన్ చేసే మెడికల్ బోర్డు ప్రక్రియను కట్టుదిట్టంగా నిర్వహించనున్నట్టు చెప్పారు. బోర్డు విషయంలో పైరవీలు చేయిస్తామని అమాయకులైన కార్మికులు, ఉద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసిన వారిలో కొంత మందిని ఇప్పటికే ఉద్యోగాల నుంచి డిస్మిస్ చేశామని చెప్పారు. అలాగే ఇతరులు ఎవరైనా సరే కార్మికుల నుంచి డబ్బులు వసూలు చేసినట్టు తమ దృష్టికి వస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. విజిలెన్స్ విభాగం కూడా మెడికల్ బోర్డుపై నిఘా పెడుతుందని, మరింత పటిష్టమైన నిఘాను పెట్టాలనే ఉద్దేశ్యంతో ఏసీబీ సహకారాన్ని కోరుతున్నట్టు చెప్పారు. కార్మికులను ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఏసీపీ డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏసీపీ డీఎస్‌పీ రమేష్ పాల్గొన్నారు.

వేజ్‌బోర్డు నిర్ణయించిన మేరకు వేతనాలు చెల్లించాలి



వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జీఎం(పర్సనల్)

- జీఎం(పర్సనల్) హన్మంతరావు

రామగిరి, జనవరి 23: ఉద్యోగ విమరణ పొందిన ఎన్.సి.డబ్ల్యూ.ఏ కార్మికులకు 11వ వేజ్‌బోర్డులో నిర్ణయించిన విధంగా చెల్లింపులు చేపట్టాలని జీఎం(పర్సనల్) హన్మంతరావు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్‌లో తెలిపారు. ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో పర్సనల్ అధికారులతో సమీక్ష సమావేశంలో వెల్లడించారు. నిబంధనల మేరకు అర్హతను సరిచూసుకోవాల్సిందిగా సూచించారు. పనులను త్వరిగతిన పూర్తి చేసే విధంగా తగిన ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి, సీనియర్ పీవో రాజేశం, సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పంచ్‌ఏంట్రీలో ప్రమాదం

- గాయపడిన జేఎంఎస్ కార్మికుడు

రామగిరి, జనవరి 23: సింగరేణి సంస్థ ఏపీఏ డివిజన్ పరిధిలోని పంచ్ ఏంట్రీలో మంగళవారం జరిగిన ప్రమాదంలో జేఎంఎస్ కార్మికుడు గాయపడ్డాడు. పంచ్‌ఏంట్రిలో మంగళ్‌సింగ్ అనే కార్మికుడు విధులు నిర్వహిస్తుండగా రూఫ్ నుంచి ఇనుప కడ్డి తలపై పడడంతో తలకు బలమైన గాయం అయ్యింది. గాయపడిన కార్మికుడిని స్థానికంగా చికిత్స అందించారు. జేఎంఎస్ కార్మికులకు పనిస్థలాల్లో అడపాదడపా ప్రమాదా లు జరుగుతున్నా రక్షణ చర్యలు చేపట్టడం విస్మరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



గాయపడిన కార్మికుడు

కార్మికులకు పదోన్నతులు

కాసిపేట, జనవరి 23 : కాసిపేట 2వ గనిలో 13మంది కార్మికులు వివిధ కేటగిరీల్లో పదోన్నతులు పొందగా మంగళవారం గనిపై మేనేజర్ లక్ష్మీనారాయణ పదోన్నతి పత్రా లు అందజేశారు. పదోన్నతి పొందిన కార్మికులు ఉత్పత్తి ఉత్పాదకతను పెంచే విధంగా పనిచేయాలని సూచించారు. ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, రక్షణాధికారి సంతోష్‌రావు, పిట్ ఇంజనీర్ రఘు, సంక్షేమాధికారి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.